క్లుప్తంగా

ఎంపీడీఓగా జానయ్య బాధ్యతల స్వీకరణ



పెన్‌పహాడ్ : మండల నూతన ఎంపీడీఓగా జానయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. కొంతకాలంగా ఇక్కడ విధులు నిర్వహించిన వెంకటేశ్వర్‌రావు నల్లగొండకు బదిలీ పై వెళ్లారు. దీంతో సూర్యాపేట మండల ఎంపీడీఓ బాలకృష్ణకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించారు. ఈ నేపథ్యంలో నారాయణపేట జిల్లా కృష్ణ మండలం ఎంపీడీఓగా పనిచేస్తున్న జానయ్య మండలానికి వచ్చారు.

ఫర్టిలైజర్స్ డీలర్స్ మండల అధ్యక్షుడిగా యాదగిరి



యాదగిరి

నాగారం : మండల కేంద్రంలో ఫర్టిలైజర్స్, సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ మండల కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా చిత్తలూరి యాదగిరి, ఉపాధ్యక్షుడిగా పొర్ల యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కప్పల శంకర్, కోశాధికారిగా మంగదుడ్ల మహేష్‌తో మరికొంత మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో డీలర్స్ ఎల్మకంటి సోమయ్య, కొడవకంటి వెంకన్న, మహేష్, సైదులు, యాదగిరి, లింగమల్లు తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు



నివాళులర్పిస్తున్న పటేల్ రమేష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని తుమ్మల పెన్‌పహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల నాయకుడు మర్కాల యాదగిరిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ చైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం గ్రామంలో నిర్వహించిన దశదినకర్మలో రమేష్‌రెడ్డి పాల్గొని యాదగిరిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కటారి శ్రీను, మాజీ సర్పంచ్ ఎర్రోజు ఎల్లాచారి, ఎరగాని నారాయణ, పులుగుజు వెంకన్న, సత్యం, శ్రీను, గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

'స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ' పరిశీలన

అర్వపల్లి : మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో అమలవుతున్న స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ–2025 కార్యక్రమాన్ని కేంద్ర పరిశీలకుడు సాయి గురువారం పరిశీలించారు. గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను, మరుగుదొడ్ల నిర్వహణ, ఇంకుడు గుంతలు, మురుగునీటి నిర్వహణ, తడి, పొడిచెత్త నిర్వహణ, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటిస్తున్నారా అనే విషయాలపై పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ఆయన వెంట ఎంపీడీఓ గోపి, ప్రత్యేక అధికారి బిచ్చునాయక్, కార్యదర్శి నారాయణమూర్తి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ శైలజ, సిబ్బంది ఉన్నారు.

మాలలకు రోస్టర్ పాయింట్‌ను మార్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న భాస్కర్

సూర్యాపేట : మాలలకు రోస్టర్ పాయింట్ సంఖ్యను ఏడుకు మార్చాలని మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్లో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటులో మా పాత్ర కీలకమన్నారు. సమావేశంలో మాలల జేఏసీ కోఆర్డినేటర్ తాళ్లపల్లి రవి, అధ్యక్షులు బేర బాలకిషన్, గాజుల పున్నమ్మ, చేపూరి నరసింహ, వీర్జాల వేణు, ముడుసు జాకబ్, ప్రతాప్, సైదులు పాల్గొన్నారు.

వాసవీ, వనితా క్లబ్ ఆధ్వర్యంలో గోరింటాకు సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న మహిళలు

సూర్యాపేట : ఆషాఢమాసం సందర్భంగా పట్టణంలోని శ్రీగీతా మందిరంలో వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గోరింటాకు సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించి గోరింటాకు నూరి చేతులకు పెట్టుకున్నారు. గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మహిళలకు లక్కీ డిప్ తీసి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి, సెక్రటరీ పాలవరపు భవానీ, కోశాధికారి లకుమారపు పద్మజ, గుండా సుధామాధురి, కలకోట అనిత, గుండా సుధారాణి, కక్కిరేణి పద్మ, బచ్చు దీప తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవానికి సన్నద్ధం

- నాగారం మండలంలో 1.17లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు
- ఉపాధి కూలీలతో గుంతల తవ్వకాలు ప్రారంభం
- లక్ష్యానికి అనుగుణంగా నర్సరీల్లో మొక్కల పెంపకం



పస్తాలలోని నర్సరీలో పెంచిన మొక్కలు



నాగారంలో గుంతలు తీస్తున్న ఉపాధి కూలీలు

నాగారం : పట్టణాలు, పల్లెల్లో పచ్చదనం పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిఏటా వనమహోత్సవం కార్యక్రమాన్ని చేపడుతోంది. ఇందులో భాగంగానే ఈ ఏడాది కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలను ఉపాధిహామీ కూలీలతో తవ్విస్తున్నారు. మండలంలో వర్షాలు కురిసిన వెంటనే కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధమవుతున్నారు.

1.17లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా..

మండలంలోని 14గ్రామపంచాయతీల్లో 1.17లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఆయా గ్రామాల్లోని నర్సరీల్లో ప్రతి నర్సరీకి 10వేల మొక్కల చొప్పున 1,48,400 మొక్కలు పెంచుతున్నారు. ప్రస్తుతం 1.48లక్షల మొక్కలను నర్సరీల్లో అందుబాటులో ఉంచారు. నర్సరీల్లో జామ, నిమ్మ, బొప్పాయి, కరివేపాకు, మునగ తదితర పండ్ల మొక్కలతో పాటు గులాబీ, మందార, గన్నేరు తదితర పూల మొక్కలను పెంచుతున్నారు. ఆయా గ్రామాల్లో లక్ష్యానికి అనుగుణంగా మొక్కలు నాటేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. పీఆర్, ఆర్అండ్‌బీ రోడ్లకు ఇరువైపులా స్థలాలు, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణల్లో మొక్కలు నాటాలని ఇప్పటికే నిర్ణయించారు. ఈ మేరకు పదిరోజుల నుంచి ఆయా గ్రామాల్లో ఉపాధికూలీలతో మొక్కలు నాటేందుకు గుంతలు తవ్విస్తున్నారు. ఇప్పటి వరకు మండలంలో సుమారు 20వేలకుపైగా కూలీలు గుంతలు తవ్వారు.

ఇళ్లల్లో పెంచేందుకు వీలుగా..

మొక్కలు ఇళ్లల్లో పెంచేందుకు వీలుగా గులాబీ, మల్లె, జామ, దానిమ్మ, తులసి, ఉసిరి, నిమ్మ, బొప్పాయి, అల్లనేరేడు, ఆకాశమల్లి వంటి 20రకాల మొక్కలతో పాటు ఇతర ప్రదేశాల్లో నాటేందుకు ఈత, తాటి మొక్కలు నర్సరీల్లో సిద్ధంగా ఉన్నాయి.

ప్రతి ఇంటికీ మొక్కల పంపిణీ



ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్షాలు కురిసిన వెంటనే వనమహోత్సవ కార్యక్రమం ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశాం. గ్రామాల వారీగా నాటే మొక్కల లక్ష్యం మేరకు గుంతలు తవ్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రతీ ఇంటికి ఆరు మొక్కలు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాం.

– పి.రవి, ఏపీఓ, నాగారం

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు



ఆత్మకూర్(ఎస్) : గ్రంథాలయంలో పుస్తకాలను పరిశీలిస్తున్న చైర్మన్ రామారావు

ఆత్మకూర్(ఎస్) : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని సద్వినియోగం చేసుకొని విజ్ఞానం పొందాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలను, పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రంథాలయానికి పాఠకుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రంథాలయాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, యువకులు, విద్యార్థులు, నిరుద్యోగులు గ్రంథాలయాలను ఉపయోగించుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధం కావాలని అన్నారు. ఆయన వెంట సీనియర్ లైబ్రేరియన్లు శ్యాంసుందర్‌రెడ్డి, రంగారావు, స్థానిక లైబ్రేరియన్ సృజన తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి కృషి

తుంగతుర్తి : గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తానని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సుమారు రూ.కోటి 50లక్షలతో నూతన భవనం నిర్మాణం పనులు చేపడుతున్నట్లు, గ్రామాల్లోని గ్రంథాలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రంథపాలకులు రంగారావు, శ్యాంసుందర్‌రెడ్డి, సోమయ్య, ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాటికొండ సీతయ్య, బండారు దయాకర్, పాలవరపు సంతోష్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఈగ నాగన్న, ప్రధాన కార్యదర్శి గుండా శ్రీను, కోశాధికారి వెంకన్న, సుభాష్, నాగన్న పాల్గొన్నారు.

గ్రంథాలయం తనిఖీ

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని శాఖ గ్రంథాలయాన్ని జిల్లా చైర్మన్ వంగవీటి రామారావు గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని పుస్తకాలను పరిశీలించారు. నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి కృషి చేస్తానని అన్నారు. ఆయన వెంట కార్యదర్శి శ్యాంసుందర్‌రెడ్డి, లైబ్రేరియన్ సోమయ్య ఉన్నారు.

నెమ్మికల్‌లో నిధుల దుర్వినియోగంపై విచారణ

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగంపై డీఎల్‌పీఓ నారాయణరెడ్డి గురువారం విచారణ చేశారు. నెమ్మికల్ గ్రామంలో నిధుల వినియోగంలో అక్రమాలు జరిగాయని గ్రామస్తులు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేయడానికి గ్రామ పంచాయతీకార్యాలయానికి డీఎల్‌పీఓ వచ్చి పలు రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా పలువురు గ్రామస్తులు.. కార్యదర్శి పై డీఎల్‌పీఓకు ఫిర్యాదు చేశారు. కల్యాణ లక్ష్మి, ఇంటి పన్నుల వసూళ్లు, వివిధ రకాల సర్టిఫికెట్ల జారీలో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఏదైనా పనికోసం వచ్చే వారి నుంచి కార్యదర్శితో పాటు సిబ్బంది వేల రూపాయలు వసూలు చేశారని ఆరోపించారు. ఇంటి పన్నువసూలుకు సంబంధించి నకిలీ బుక్ సృష్టించి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయకుండా నిధులు స్వాహా చేశారని ఆరోపించారు. సంత వేలం పాటలో గత ఏడాది కంటే 10 లక్షల రూపాయలు తక్కువకు అప్పగించి కాంట్రాక్టర్ వద్ద ముడుపులు తీసుకున్నారని పేర్కొన్నారు. గ్రామంలో అభివృద్ధి పేరుతో లక్షల రూపాయలు టెండర్ లేకుండానే స్వాహా చేశారని ఆరోపించారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు పంపిస్తానని డీఎల్‌పీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామస్తులు పచ్చిపాల వెంకన్న, రేణిగుంట్ల ఉపేందర్, శ్రీనివాస్,సర్వయ్య, బాలస్వామి ,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలి



మొక్కలు నాటేందుకు స్థలాన్ని పరిశీలిస్తున్న జెడ్పీసీఈఓ అప్పారావు

ఆత్మకూర్(ఎస్) : అన్ని శాఖల సమన్వయంతో పనిచేస్తూ విరివిగా మొక్కలు నాటి వనమహోత్సవాన్ని విజయవంతం చేయాలని జెడ్పీ సీఈఓ వీవీ అప్పారావు అన్నారు. గురువారం మండల పరిధిలోని పాత సూర్యాపేట గ్రామంలో గీత కార్మిక సొసైటీకి సంబంధించిన 5ఎకరాల స్థలంలో ఉపాధిహామీ పథకంలో మొక్కలు నాటే పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా వ్యాప్తంగా వనమహోత్సవానికి అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ స్థలాలను గుర్తించి మొక్కలు నాటాలన్నారు. అదే విధంగా పాత సూర్యాపేట గ్రామంలో ఎస్‌బీఎం స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా నిర్మాణాలు చేపడుతున్న ఇంకుడు గుంతలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ హసీం, ఈసీ అరుణజ్యోతి, కార్యదర్శి స్వప్న, ఏపీఎం మంజుల ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి



మొక్క నాటుతున్న ఆర్యవైశ్య నాయకులు

సూర్యాపేట : ప్రతిఒక్కరూ మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ఆర్యవైశ్య మహాసభ జిల్లా కోశాధికారి చల్లా లక్ష్మీకాంత్ అన్నారు. గురువారం ఆర్యవైశ్య హరిత స్ఫూర్తి కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ సంయుక్త కార్యదర్శి, యువ వ్యాపార వేత్త సోమ ప్రవీణ్‌కుమార్ జన్మదినం సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్‌లోని కనకదుర్గ దేవాలయంలో 32 పూల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు కలకోట లక్ష్మయ్య, మిట్టపల్లి రమేష్, బచ్చు పురుషోత్తం, మంచాల శ్రీనివాస్, సత్యనారాయణ, కమిటీ తూడి విద్యాసాగర్, మిర్యాల కొండల్‌రావు, ముప్పరపు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



స్వయం ఉపాధి పనులను పరిశీలిస్తున్న కేంద్ర మానిటరింగ్ టీం అధికారులు

నూతనకల్లు : ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నేషనల్ లెవల్ మానిటరింగ్ టీం సభ్యులు సలీమ్‌కుమార్, సలేమూన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తాళ్లసింగారంలో 2022 నుంచి 2025 వరకు పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కింద చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధిహామీ పనులు, వననర్సరీ నిర్వహణ, స్వయం సహాయక సభ్యులతో మాట్లాడి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, ఎంపీఓ శశికళ, ఏపీఓ శ్రీరాములు, ఏపీఎం రమణాకర్, పంచాయతీ కార్యదర్శి గిలకత్తుల సుధాకర్, తాళ్లపెల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం



నూతనకల్లు : సభ్యత్వ నమోదులో పాల్గొన్న పీఆర్‌టీయూ టీఎస్ నాయకులు



ఆత్మకూర్(ఎస్) : ఏనుబాముల పాఠశాలలో సభ్యత్వం అందిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

నూతనకల్లు : సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ రాజీలేని పోరాటం చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని పాఠశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు దయాకర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇరుగు సోమయ్య, నాగయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, వెంకన్న పాల్గొన్నారు.

నూతనకల్లు : విద్యా, ఉద్యోగ రంగాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాన్ని కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ పాఠశాలలో చేపట్టిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరన్న, బండారు శ్రీనివాస్, సుభాని, నర్సయ్య, మహేష్, హరిక్రిష పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ సభ్యత నమోదు

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని కోటినాయక్ తండా, కాల్‌బావ్‌సింగ్‌తండా, పాత సూర్యాపేట, ఏనుబాముల, ఆత్మకూరు పాఠశాలల్లో గురువారం టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సంఘం సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కోశాధికారి గుల్ల వెంకటయ్య మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలక రమేష్, మండల శాఖ అధ్యక్షుడు పులిచింతల కరుణాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మేక వంశీ, నాయకులు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీని ప్రకటించాలి

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేసి పీఆర్సీని ప్రకటించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముప్పాన్ని కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండారు శ్రీనివాస్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సాల్మన్, సురేష్‌కుమార్, సుభాని ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటులో భాగంగా మండలంలోని పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు మండల ఏఈ రాజేష్ గురువారం తెలిపారు. శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఆత్మకూర్, దాచారం, తుమ్మల పెన్‌పహాడ్, నంద్యాలగూడెం, నసీంపేట గ్రామాలకు అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు.

నేడు అర్వపల్లి సంత వేలం పాట

అర్వపల్లి : అర్వపల్లిలో ప్రతి మంగళవారం జరిగే వారాంతపు సంత నిర్వహణకై శుక్రవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించనున్నట్లు ప్రత్యేక అధికారి టి.గోపి, పంచాయతీ కార్యదర్శి నవీన్‌రెడ్డి, గురువారం తెలిపారు. వేలంలో పాల్గొనే వారు వేలానికి ముందు రూ.30వేల డిపాజిట్ చేయాలని సూచించారు.

అనుమతి లేని వెంచర్లపై చర్యలు

సూర్యాపేట : పట్టణ పరిధిలోని కుప్పిరెడ్డిగూడెం, కోమటికుంట గ్రామాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న వెంచర్లను మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ సిబ్బంది గురువారం వెళ్లి జేసీబీ సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణంలో మున్సిపల్ అనుమతి లేకుండా వెంచర్లు చేయవద్దన్నారు. అనుమతి లేని వెంచర్లలో ప్రజలు ప్లాట్లు కొనొద్దని, ఆ ప్లాట్లు కొంటె మున్సిపాలిటీ నుంచి భవన నిర్మాణాలకు అనుమతి మంజూరు చేయమన్నారు. అదే విధంగా నల్లా కనెక్షన్‌లు, అభివృద్ధి పనులు, రోడ్లు, డ్రెయినేజీలు, వీధి దీపాలు ఏర్పాటు ఉండవన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి అనుమతి లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేయవద్దని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి సోమయ్య, బీఐలు అఖిల్, శివాజీ, రెహమాన్, ప్రశాంత్ పాల్గొన్నారు.

కారంచేడు ఘటనను నిరసిస్తూ ఆందోళన

అర్వపల్లి : కారంచేడు అమరవీరులు అమరత్వం చెంది 40ఏళ్లు గడుస్తున్న సందర్భంగా దళితుల ఊచకోతను నిరసిస్తూ గురువారం అర్వపల్లిలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో నల్ల జెండాలతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పూలే–అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, కృష్ణ, డి.గోవర్ధన్, డి.సైదులు ఉన్నారు.

చివ్వెంల : పెట్టుబడిదారి వ్యవస్థ వికృత లక్షణమే కారంచేడు దుస్సంఘటన అని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. గురువారం మండల పరిధిలోని కుడకుడ గ్రామ శివారులోని లెనిన్‌నగర్‌లో కారంచేడు ఘటనలో మృతిచెందిన వారికి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు పేర్ల నాగయ్య, ఎస్కే గులాం, గోగుల వీరబాబు, సంతోషిమాత, మల్లమ్మ, అంజయ్య, సైదమ్మ, పద్మ, గౌరమ్మ, అనసూర్య, రేణుక, రాధ, మీనాక్షి, రమాదేవి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ హన్మంతరెడ్డి

సూర్యాపేట : పట్టణంలోని ప్రతి వీధి పరిశుభ్రంగా ఉండేలా మున్సిపాలిటీ చర్యలు తీసుకుంటుందని, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులు సమగ్రంగా పనిచేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి అన్నారు. వంద రోజుల పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక 40వ వార్డులో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజల భాగస్వామ్యంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వార్డు స్థాయిలో వచ్చే సూచనలు, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. వర్షాకాలం నేపథ్యంలో దోమల నియంత్రణ, వ్యర్థాల నివారణ, డ్రెయినేజీ ప్రక్షాళనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు తమ సమస్యలు, అభిప్రాయాలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. వార్డు స్థాయిలో సౌకర్యాలు మెరుగుపర్చేందుకు మున్సిపాలిటీ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోందని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈ సత్యారావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, వార్డు అధికారి నీరజ, మెప్మా ఆర్పీలు, సీఓలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీసీ సంఘం నాయకులు

సూర్యాపేట : బీసీ ఉద్యమ నాయకుడు వట్టె జానయ్యయాదవ్ ఫోన్‌ను ట్యాపింగ్ చేసి జగదీష్‌రెడ్డి గెలిచాడని, వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. వట్టె జానయ్యయాదవ్‌పై 70కి పైగా అక్రమ కేసులు పెట్టించిన జగదీష్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వర్‌రావు

సూర్యాపేట : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.ఈశ్వర్‌రావు కార్మికులను కోరారు. గురువారం పట్టణంలో నిర్వహించిన సీఐటీయూ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పని గంటలు పెంచాలని చూస్తున్న ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోకపోతే ఒక్కరోజు సమ్మె కాదు నిరవధిక సమ్మె చేయడానికి సిద్ధంగా ఉంటామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రాంబాబు, నెమ్మాది వెంకటేశ్వర్లు, సంఘం కార్యదర్శివర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి, బుర్రి శ్రీనివాస్, యల్క సోమయ్యగౌడ్, శీలం శీను, సోమపంగు రాధాకృష్ణ, ఎం.ముత్యాలు, వట్టపు సైదులు, బచ్చలకూరి స్వరాజ్యం, సైదులు, యాకూబ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఆత్మవిశ్వాసం పెంపొందుతుంది



అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ శ్రీజ

తుంగతుర్తి : విద్యతోనే ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని సీడీపీఓ శ్రీజ విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలలో తెలంగాణ ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తల్లిదండ్రుల భరోసాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆడపిల్లలకు చదివే ఆధారమని సమాజంలో ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు చదివి నిలబడాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి, ప్రగతిశీల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నరసయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు బాలేంల ఉప్పలయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ప్రభుత్వ పాఠశాలలో సైన్స్‌ల్యాబ్‌ను పరిశీలిస్తున్న గౌతమ్‌రావు

తిరుమలగిరి : ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్య అందుతుందని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాల చైర్‌పర్సన్ నెమురుగొమ్ముల గౌతమ్‌రావు అన్నారు. విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన పలువురు స్ట్రీట్ కాజ్ కింద తొండ పాఠశాలలో విద్యార్థుల అవసరాలను గుర్తించి రూ.2లక్షల విలువైన సైన్స్‌ల్యాబ్ టేబుల్స్, కంప్యూటర్ టేబుల్స్, టౌన్ సిస్టమ్, సీసీ కెమెరాలను గురువారం పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా గౌతమ్‌రావు మాట్లాడారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత ఉండాలని, యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలను యువత బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల హెచ్ఎం ఐ.శాంతయ్య, హైదరాబాద్ డిప్యూటీ డీఈఓ గాజుల శ్రీనివాస్, స్వరూపారాణి, పోతులయ్య, స్నేహశెట్టి, బాలాజీ, ఎస్.శాతవాహనరావు, రామాంజయ్య, సోమనారాయణ, లక్ష్మయ్య, చైర్మన్ మేడె అనిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.